

4

**నేడు వసంత పంచమి**

**అక్షరాభ్యాసాలకు బాసర సిద్ధం**

TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 352 ఆదివారం 2 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# మధ్యతరగతికి వరాలు..

# 50,65,345కోట్ల బడ్జెట్



## 2025-26 బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్.. ఆదాయపు పన్నులో సవరణలు



- పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం..
- రైతులు, మహిళలు, పేద వర్గాలకు ప్రాధాన్యం
- 17కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చే యోచన
- ఇన్ఫ్రా, మధ్యతరగతి వికాసమే లక్ష్యంగా అయిదేండ్ల ప్రణాళిక
- పప్పు ధాన్యాల కోసం ఆరేండ్ల ప్రణాళిక..
- కొత్తగా ప్రధాని ధన్ ధాన్య యోజన పథకం ప్రారంభం
- ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం ప్రత్యేక పథకం
- దేశంలో కొత్తగా మూడు యూరియా ప్లాంట్లు..
- ఇండస్ట్రీసు రుణ పరిమితి పెంపు
- అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే కేర్ కేన్సర్ సెంటర్లు

విపక్షాల నిరసనలు, ఆందోళన మధ్య కొనసాగిన ప్రసంగం

'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్..' అంటూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు కనబరిచిందని మంత్రి పేర్కొన్నారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ, త్వరిత, సమ్మిళిత అభివృద్ధి పెట్టుబడుల సాధన లక్ష్యంగా బడ్జెట్ ను రూపొందించామని నిర్మలా సీతారామన్ తెలిపారు. గత పదేళ్లలో సాధించిన అభివృద్ధే మాకు స్ఫూర్తిదాయకం, మార్గదర్శకమని వెల్లడించారు. దేశంలో వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టిసారించినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంతో 7.7 కోట్ల రైతులకు ప్రయోజనం కలగనుందని చెప్పారు. పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ప్రవేశ పెడుతున్నట్లు పేర్కొన్నారు. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'ను దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

2లో



2లో

## ఫిబ్రవరి 5న అసెంబ్లీ సమావేశం

మంత్రి వర్గ ఉపసంఘానికి కుల గణన నివేదిక నివేదికకు ఆమోదం తెలపనున్న మంత్రి వర్గం కుల గణన నివేదికను అసెంబ్లీ ముందుకు తీసుకొస్తామన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## తెలంగాణకు తీవ్ర అన్యాయం



- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సిఎం రేవంత్

హైదరాబాద్,పిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

ప్రీజమ్ పబ్‌లో పోలీసులపై దొంగ కాల్పులు



2లో



## ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్

బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్

ఎనిమిది మంది మావోలు హతం

కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

2లో

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా బడ్జెట్

- కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఎద్దేవా
- దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా బడ్జెట్
- ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్-2025పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు

మిగతాది 2లో...

## రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే:కెటిఆర్



పిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయిందని కెటిఆర్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముప్పై సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢిల్లీకి మూటలు మోసేందుకేనని తెలిపోయిందన్నారు.

మిగతాది 2లో...

# మధ్యతరగతికి వరాలు..

## బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం

రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు
పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు
పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు
మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు
రుణాల రికవరీ రూ. 29 వేల కోట్లు
ఇతర వసూళ్లు రూ. 47 వేల కోట్లు
అప్పులు, ఇతర వసూళ్లు రూ. 15,68,936 కోట్లు
మొత్తం ఆదాయం రూ. 50,65,345 కోట్లు
మొత్తం వ్యయం రూ. 50,65,345 కోట్లు

రెవెన్యూ ఖాతా రూ. 39,44,255 కోట్లు
వడ్డీ చెల్లింపులు రూ. 12,76,338 కోట్లు
మూలధన ఆస్తుల కోసం రూ. 4,27,192 కోట్లు
మూలధన ఖాతా రూ. 11,21,090 కోట్లు
వాస్తవ మూలధన వ్యయం రూ. 15,48,282 కోట్లు
రెవెన్యూ లోటు రూ. 5,23,846 కోట్లు
నికర రెవెన్యూ లోటు రూ. 96,654 కోట్లు
ద్రవ్య లోటు రూ. 15,68,936 కోట్లు
ప్రాథమిక లోటు రూ. 2,92,598 కోట్లు

## బడ్జెట్ కేటాయింపులు ఇలా..

రక్షణ రంగం - రూ. 4,91,732 కోట్లు
గ్రామీణాభివృద్ధి - రూ. 2,66,817 కోట్లు
హోం శాఖ - రూ. 2,33,211 కోట్లు
వ్యవసాయ, అనుబంధ రంగాలు
- రూ. 1,71,437 కోట్లు
విద్యారంగం - రూ. 1,28,650 కోట్లు
ఆరోగ్య రంగం - రూ. 98,311 కోట్లు
పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు
ఐటీ, టెలికాం - రూ. 95,298 కోట్లు
ఇంధన రంగం - రూ. 81,174 కోట్లు
వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు
- రూ. 65,553 కోట్లు
సామాజిక, సంక్షేమ రంగం
- రూ. 60,052 కోట్లు
శాస్త్ర, సాంకేతిక రంగం
- రూ. 55,679 కోట్లు

**న్యూఢిల్లీ,పిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త):**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి, వేతన జీవులకు శుభవార్త చెప్పారు. కొత్త పన్నవిధానంలో రూ.12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. దీంతోపాటు ఆ విధానంలో శ్లాబ్‌లను కూడా మార్చారు. దీనికి మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూ.12,75,000 వరకు పన్ను ఉండదు. కొత్త పన్ను విధానంలో మార్చిన శ్లాబ్‌లు.. ఈ విధంగా ఉన్నారు. రూ.0-4 లక్షలు - సున్నా, రూ.4-8 లక్షలు - 5 శాతం, రూ.8-12 లక్షలు - 10శాతం, రూ.12-16 లక్షలు - 15శాతం, రూ.16-20 లక్షలు - 20శాతం, రూ.20-24 లక్షలు - 25శాతం, రూ..24 లక్షల పైన 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కొత్త పన్ను ప్రకటనతో ప్రస్తుతం రూ.12 లక్షల ఆదాయం వరకు ఉన్నవారికి అత్యధికంగా రూ.80,000 వరకు మిగిలే అవకాశం ఉంది. గతంలో కొత్త పన్ను విధానం ప్రకారం రూ.15 లక్షల ఆదాయం దాటితే వారు ఏకంగా 30శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు రూ.16-20 లక్షలు, రూ.20-24 లక్షలు, రూ.24 లక్షలు ఆ పైన కొత్త శ్లాబ్‌లను తీసుకొచ్చారు. దీంతో రూ.24 లక్షల ఆదాయం దాటితేనే 30శాతం పన్ను పడుతుంది. దీంతో గతంలో రూ.15-24 లక్షల మధ్య బ్రాకెట్లో ఉన్నవారికి లబ్ది చేకూరనుంది. ఈ ప్రకటనతో 'మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది.' అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, రూ. 12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ. 80,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది, ఇది ప్రస్తుత పన్ను నిర్మాణం ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 100? తగ్గింపు ఉంటుంది. అదేవిధంగా రూ. 18 లక్షలు సంపాదించే వ్యక్తికి రూ. 70,000 తగ్గింపు లభిస్తుంది. అయితే రూ. 25 లక్షల ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారుకు రూ. 1,10,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది. పన్ను చెల్లింపుదారులకు స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తాయి. మార్పుల ఫలితంగా ప్రత్యక్ష పన్నులలో (ఆదాయ పన్ను) రూ. 1 లక్ష కోట్ల నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. అదనంగా, కస్టమ్స్ సుంకాలు సహా పరోక్ష పన్నులు దాదాపు రూ. 2,600 కోట్ల నష్టం వాటిల్లుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పన్ను ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉంది. పాత పన్ను విధానాన్ని మాత్రం ఆర్థిక మంత్రి ఈసారి కదిలించలేదు. దీని ప్రకారం రూ.2.5 లక్షల వరకు పన్ను లేదు. అక్కడినుంచి రూ.5 లక్షల వరకు 5 శాతం, రూ.5,00,001 నుంచి రూ.10 లక్షల వరకు 20 శాతం, ఆ తర్వాత నుంచి 30 శాతం పన్ను విధిస్తారు. ప్రజల చేతిలో నగదును పెంచేందుకు, కొత్త పన్ను విధానాన్ని ఆకర్షణీయంగా మార్చేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. దీనికి అదనంగా పన్ను శ్లాబులను మార్చడంతో ఉన్నత ఆదాయ వర్గాలను కూడా సంతృప్తి పర్చారు. మధ్యతరగతి వర్గాలు మిగులు ఆదాయాలను సేవింగ్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్‌మార్కెట్లకు, రియల్ ఎస్టేట్ రంగానికి బూస్ట్ ఇవ్వొచ్చు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న వేతన జీవికి ఇది తీపికబురు. ఈ సందర్భంగా ఆదాయ పన్ను విధానంలో సంస్కరణలకు కేంద్రం కీలక ముందడుగు వేసింది. వచ్చే వారం ఆదాయ పన్నుపై బిల్లును తీసుకురానున్నట్లు నిర్మలమ్మ తెలిపారు. 'ముందు విశ్వాసం-తర్వాతే పరిశీలన' అనే విధానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వచ్చే వారం కొత్త ఆదాయ పన్ను బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బిల్లు ఆదాయ పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది. ప్రస్తుత ఆదాయ పన్ను నిబంధనల్లో సగానికి తగ్గిస్తాం. టీడీఎస్, టీసీఎస్‌ను కూడా క్రమబద్ధీకరిస్తాం' అని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా వృద్ధులకు నిర్మలమ్మ ఉపశమనం కల్పించారు. 'సీనియర్ సిటిజన్స్‌కు వడ్డీపై వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచుతున్నాం. ఇక, అద్దెలపై వచ్చే ఆదాయంపై టీడీఎస్‌ను రూ.2.4లక్షల నుంచి రూ.6లక్షలకు పెంచుతున్నాం' అని ఆర్థిక మంత్రి వివరించారు. ఇక, ఐటీ రిటర్నుల సమర్పణకు గడువును పెంచారు. ఏదైనా మదింపు సంవత్సరానికి అప్‌డేటెడ్ రిటర్నులు సమర్పించేందుకు ప్రస్తుతం ఉన్న రెండేళ్ల కాలపరిమితిని నాలుగేళ్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఉన్నత విద్య కోసం తీసుకునే రుణాలకు టీసీఎస్‌ను మినహాయిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్‌కమ్ ట్యాక్స్‌లో ఉన్న అనవసర సెక్షన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. బిఎన్ఎస్ స్ఫూర్తితో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు తీసుకొస్తామని, లిటిగేషన్లు తగ్గించేలా ఇన్‌కమ్ ట్యాక్స్ విధానం ఉంటుందని వివరించారు. మిడిల్ క్లాస్ ప్రజలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత పన్ను విధానం తీసుకొస్తామని ప్రకటించారు. టిడిఎస్ పై మరింత క్లారిటీ ఇస్తామని, సీనియర్ సిటిజన్స్‌కు టిడిఎస్ మినహాయింపులు ఉంటాయని అన్నారు. స్వయం సహాయక గ్రూపులకు గ్రామీణ్ క్రెడిట్ కార్డులు ఇవ్వడంతో పాటు 6 లైఫ్ సేవింగ్ మెడిసిన్స్‌పై పన్నుల తగ్గిస్తామన్నారు. ఇవి బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం క్లీన్‌టెక్ మిషన్ ఏర్పాటు చేస్తామని, మరో 120 రూట్లలో ఉడాన్ పథకం అమలు చేయడంతో పాటు పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం ఎఫ్ డిఐలకు అనుమతి ఉంటుందని, ప్రీమియం మొత్తాన్ని దేశంలోనే పెట్టుబడి పెట్టే విదేశీ సంస్థలకు అనుమతి ఇస్తామని నిర్మలా చెప్పారు.



**ధరలు తగ్గేవి:**
క్యాన్సర్, అరుదైన వ్యాధుల మందులు
ప్రాణాలను రక్షించే మందులు
ఫ్రోజెన్ చేపలు
ఎలక్ట్రిక్ వాహనాలు
చేపల పేస్ట్
తోలు వస్తువులు
క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు
12 కీలకమైన ఖనిజాలు
ఓపెన్ సెల్
భారతదేశంలో తయారైన దుస్తులు
మొబైల్ ఫోన్లు
వైద్య పరికరాలు
ఎల్‌సీడీ, ఎల్‌ఈడీ టీవీలు

**ధరలు పెరిగేవి..**
ఫ్లాట్ ప్యానెల్ డిస్ ప్లే
సిగరెట్లుజి

# తెలంగాణకు తీవ్ర అన్యాయం

(మొదటి పేజి తరువాయి)
కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది.
ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్

**12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మక నిర్ణయం**
**75 ఏళ్లలో ఏనాడూ ఇలాంటి బడ్జెట్ చూడలేదు**
**ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు : కేంద్ర మంత్రి బండిసంజయ్**

హైదరాబాద్,పిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త):
కేంద్ర ప్రభుత్వం రైతు, పేద, మధ్యతరగతి పక్షపాతమనటానికి వార్షిక బడ్జెట్ సాక్ష్యమని, దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా



అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడించారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయని... ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయని.. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందన్నారు. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతో పాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది అని తెలిపారు. ఈ బడ్జెట్ రైతులకు వరమన్నారు. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశముందన్నారు.

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా బడ్జెట్

(మొదటి పేజి తరువాయి)
. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా ఈ బడ్జెట్ "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది" అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్ ఉందంటూ ట్వీట్ చేశారు. "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొంది. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ, ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తోంది" అని రాహుల్ గాంధీ విమర్శించారు. మరోవైపు ప్రధాని మోదీ బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. దీన్ని దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా పేర్కొన్నారు.

## ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్

హైదరాబాద్,పిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త):
కొంతకాలంగా మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. కాల్పుల మోతతో అటవీప్రాంతం హెూరెత్తింది. బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఎన్ కౌంటర్ లో ఎనిమిది మంది మావోలు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని పోలీసు అధికారులు ప్రకటించారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో గాలింపు చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం.

## రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే:కెటిఆర్

(మొదటి పేజి తరువాయి)
కాంగ్రెస్ సిఎంగా ఉంటూ బిజెపికి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబందంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందని,తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారి వల్ల కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అని పేర్కొన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కెటిఅర్ మండిపడ్డారు.?

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

## ప్రీజమ్ పబ్‌లో పోలీసులపై దొంగ కాల్పులు

హైదరాబాద్,పిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త):
కాల్పుల కలకలంతో ఒక్కసారిగి గచ్చిబౌలి ప్రాంత ప్రజలు ఉలిక్కిపడ్డారు. ప్రీజమ్ పబ్‌లో కాల్పుల సంఘటనలో కానిస్టేబుల్, పబ్ బౌన్సర్ గాయాలపాలయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం%ొ% మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ శనివారం గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రీజమ్ పబ్‌కు వచ్చాడు. అతని సమాచారం అందుకున్న పోలీసులు అతన్ని పట్టుకునేందుకు పబ్‌కు చేరుకున్నారు. దీంతో ప్రీజమ్ పబ్‌కు వెళ్లిన మాదాపూర్ సీసీఎస్ కానిస్టేబుల్ వెంకటరెడ్డి దుండగుడు ప్రభాకర్‌ను పట్టుకునే ప్రయత్నం చేశాడు. ఒక్కసారిగా ప్రభాకర్ వెంకట్ రెడ్డిపై రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో కానిస్టేబుల్ వెంకట్‌రెడ్డితో సహా పబ్ బౌన్సర్‌కు గాయలయ్యాయి. కాల్పుల్లో గాయపడిని వెంకట్‌రెడ్డిని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు దొంగను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు.



# కోట్టాల పోచమ్మ విగ్రహ ఆవిష్కరణ

## - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**బోథ్/ ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త):** బోథ్ మండల కేంద్రంలో ని శ్రీ కొట్టాల పోచమ్మ విగ్రహ ని శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కోట్టాల పోచమ్మ ఆలయా అభివృద్ధి కి తన సహాయాసహకరాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠపాన అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎఎంసి చైర్మన్ రుక్మన్ సింగ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్,, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - హ్యూమన్ రైట్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు



తల్లాడ/ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ హ్యూమన్ రైట్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు అన్నారు. శనివారం తల్లాడ మండలం నూతనకల్లు హై స్కూల్ లో చట్టాలపై వాటికున్న హక్కులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగంలో రూపొందించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ యనమల రుక్మిణి, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న ఏసు, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కోదూరి మంగతాయి, ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ శీలం లక్ష్మి, ఖమ్మం జిల్లా కన్వీనర్ నరసింహారావు, కల్లూరు మండల ప్రెసిడెంట్, ఖమ్మంపాటి రామకృష్ణ, కల్లూరు మండల ప్రెసిడెంట్ భూక్య జ్యోతి, తల్లాడ మండల వైస్ ప్రెసిడెంట్ గుడిపల్లి రమాదేవి, హెచ్ఎం, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి తరలిరావాలి



**రాయపర్తి /ఫిబ్రవరి1 (జర్నలిస్ట్ వార్త):** ఎస్సీ వర్గీకరణే లక్షంగా ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల వాల్ పోస్టర్ ను శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కంతుల జంపి అధ్యక్షతన ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలకై లక్ష డబ్బులు వేల గొంతుల మాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శనకు మండలంలోని ప్రతి పల్లె నుంచి మాదిగలు తరలి రావాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మ శాసనం ఏబిసిడి వర్గీకరణ కు సంపూర్ణ అధికాంం రాష్ట్రాలకు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి ఐత రాజు మాదిగ, ఎమ్మెస్పి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గారే నరేష్ మాదిగ, ఎం ఈ ఎఫ్ నాయకులు జేరిపోతుల యాకన్న మాదిగ, సీనపల్లి రమేష్ మాదిగ, కందికట్ల శ్రీనివాస్ మాదిగ, పీరని రాజు మాదిగ,చందు శివ మాదిగ, తాటికాయల శేఖర్ మాదిగ, పీరని ఆదరణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి స్కూల్ సామూహిక అక్షరాభ్యాసం

బోథ్ /ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): మాఘశుద్ధ పంచమి సందర్బంగా వాసవి స్కూల్ లో సామూహిక అక్షరాభ్యాసంనిర్వహిస్తారని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘశుద్ధ పంచమి రేవతి నక్షత్ర యుక్త మీనా లగ్నం తేదీ:03/02/2025 సోమవారం ఉదయం 9-45ని,,లకు నిర్వహింస్తామన్నారు. ప్రతి ఒక్కరు వారి చిన్నారి పిల్లలను తీసుకొని హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ఫీజు లేకుండా ఫ్రీ అడ్మీషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ సదావకాశాన్ని ప్రతి తల్లి తండ్రులు ఉపయోగించుకోలన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ



బోథ్ /ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): బోథ్ మండలంలోని దన్నూర్ గ్రామానికి చెందిన అభి రెడ్డి నానమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని బోద్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడ గజేందర్ శనివారం కార్యకర్తలతో కలిసి వారి గృహానికి వెళ్ళి మృతికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు వెంట వివిధ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్

తల్లాడ/పిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం మంగాపురం గ్రామం లో దుగ్గిదేవర చంద్రం, చిట్టెమ్మ నూతన గృహప్రవేశంలో సత్యనారాయణ స్వామి వ్రతము శనివారం నిర్వహించగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ హాజరై నారు. అనంతరం దుగ్గిదేవర చంద్రం చిట్టెమ్మ దంపతులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టేటి జనార్ధన్ రెడ్డి, రాయల రాము, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చింటూ, రవీంద్ర మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై పొలిటికల్ పార్టీలతో సమీక్ష





**వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త):** నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాగంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో పొలిటికల్ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ ఫిబ్రవరి 3, 2025న వెలువడనున్నందున ఎన్నికల నిర్వహణకు పొలిటికల్ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 10 వరకు జరుగునని, ఫిబ్రవరి 11న స్క్రూటీని, ఫిబ్రవరి 13న ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగునని, ఎమ్మెల్సీ కౌంటింగ్ మార్చి 3న నల్గొండలో నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల ప్రక్రియ అంతయు మార్చి 8 వరకు పూర్తి అవుతుందన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయి

ఎన్నికల కమిషన్ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారంమే ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని మండలాల వారిగా మొత్తం పోలింగ్ స్టేషన్లు 13 ఉన్నాయి, ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ మొత్తం ఓట్లు 2304 కి గాను పురుషులు 1443, స్త్రీలు 861 గా, ఇతరులు 10 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, ఎలక్షన్ డీటీ రంజిత్, పొలిటికల్ పార్టీల నేతలు బి.ఎస్.పి అనిల్ కుమార్, బిజెపి హరిశంకర్, టిడిపి కే. శ్యామ్ వైఎస్ఆర్ సిపి ఎన్ రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ నుండి ఎండి నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టదిట్టమైన నిబంధనలు

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





**వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలో ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. జిల్లాలోని 13 మండలాల పరిధిలో 2304 మంది ఓటర్లు ఉన్నారని,13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి, వీ.వి.టి మొదలగు బృందాలను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, తహశీల్దార్ ఇక్బాల్, పర్యవేక్షకులు రంజిత్ తదితరులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఈఓ అన్నారు.

# పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 317 గ్రామపంచాయతీలు 11 మండలాలు, 2754 వార్డులు, 2754 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని, ఇట్టి 317 గ్రామపంచాయతీలకు జరగబోవుచున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో మొత్తం పురుషుల ఓట్లు 1,88,047 కు గాను స్త్రీల ఓట్లు 1,95,067 , ఇతరులు 10 ఉన్నారని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సెన్సిటీవ్, హైపర్ సెన్సిటీవ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, గతంలో జరిగిన పొరపాట్లను పునరావృత్తం కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశములో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మాత్రమే సంబంధిత పథకాలకు అర్హులను ఎంపిక చేసి, సరైన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో సప్లమెంటరీ ఓటర్ లిస్టు ప్రకారంగా ఫైనల్ ఓటర్ లిస్ట్ అనుసరించి, మ్యాపింగ్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రాంరెడ్డి, డిపిఓ కల్పన, డిఆర్డిఓ కౌసల్య దేవి, హౌసింగ్ పీడీ గణపతి, సంబంధిత ఎంపీడీఓలు, ఎంపీఓలు, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన వ్యాఖ్యలను
# తీవ్రంగా ఖండించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



తల్లాడ/ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పైన అనుచిత వ్యాఖ్యలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా కందించారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పైన అనుచిత తీవ్రంగా కందిస్తున్నమన్నారు. ఏది ఏమైనా అక్రమ సంపాదనలో సండ్ర వెంకటయ్య ని ఎవరు మించలేరు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఎలా దండుకున్నారు అని మేము ప్రశ్నిస్తున్నాంమన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే డి ఎం ఎఫ్ టి నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి వాటిని తిరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నారరు. బిఆర్ఎస్ హయాంలో నిధులను డైరెక్ట్ గా ఎమ్మెల్యే ఎకౌంట్లో తరలించుకున్నారు. అలాంటి మీరు ఇప్పుడు ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉంది. మరొకసారి మీరు ఇలా అడ్డగోలుగా మాట్లాడితే సత్తుపల్లి ప్రజలు మిమ్మల్ని ఊరుకోరు. ఇలా మరోసారి జరిగితే కాంగ్రెస్ పార్టీ ప్రజలు కార్యకర్తలు మిమ్మల్ని తరిమి కొడతారు. ఇలా అడ్డగోలుగా చేసినందుకే మిమ్మల్ని ఇంటికి పంపించారు. దయచేసి ఇది గుర్తుంచుకోండి. ఈసారి సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ అవాహకులు చవాకుల పేలితే ఊరుకోనీది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, రాయల రాము ,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, యూత్ జనరల్ సెక్రెటరీ రవీంద్ర, మొక్క బసవయ్య, రత్తయ్య, షేక్ జమాల్, బుజ్జి బాబు, కాపా మహేష్ , పోలపల్లి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలో రేజింగ్ బెడ్లు లో
# 11రకాల మొక్కలు పెంపకం



కల్లూరు/ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండల పరిధిలో పేరువంచ గ్రామ పంచాయితీ పల్లె పకృతి వనం లో ఏర్పాటు చేసిన రేజింగ్ బెండ్ల లో 11రకాల మొక్కలు పెంచు తున్నట్లు శనివారం పంచాయితీ కార్యదర్శి కందాల రాజు, మహాత్మ గాంధీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బైరెడ్డి రామిరెడ్డి తెలిపారు.

**ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మాట్లాడుతూ**

పల్లె పకృతి వనం లో ఏర్పాటు చేసిన నర్సరి లో రేంజింగ్ బెడ్లు పెద్ద బ్యాగులు 4000 చిన్న బ్యాగులు 4000 ఏర్పాటు చేసి ఈత,తమలపాకు, మునగ,తైవాన్ జామ, బొప్పాయ,సీమ తంగేడు, మేడి, యూపా, పింక్ జామ, రణపాల, తదితర జాతి మొక్కలు విత్తనాలు బెడ్ లలో నాటమన్నారు. ఈ మొక్కలు పెరిగిన తరువాత మొక్కలు నాటి పల్లె పకృతి వనం అభివృద్ధి చేస్తాము అని ఫీల్డ్ అసిస్టెంట్ బైరెడ్డి రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో వన సేవక్ రామ దాసు వెంకటేశ్వరరావు,మల్టి పర్పస్ వర్కర్ ఉబ్బన సురేష్ లు ఉన్నారు.



ఫీల్డ్ అసిస్టెంట్ బైరెడ్డి రామిరెడ్డి

### పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ

గ్రామ పంచాయితీ లో ఉన్న పల్లె పకృతి వనం సుమారుగా రెండు ఎకరాలు వరుకు ఉంటుంది ఈ పల్లె పకృతి వనం లో గతంలో 65 శాతం కోనో కార్పస్ మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కోనో కార్పస్ మొక్కలు ప్రమాదకారి మొక్కలు గా అధికారులు, నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం తొలిగించగా. ఆ కోనో కార్పస్ తొలిగించిన ప్రదేశం లో మరలా నర్సరి లో పెరుగుతున్నటువంటి మొక్కలు నాటమన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రోత్సలంతో 10శాతం క్యాజ్వాలటీ నిధులు తో పేరువంచ గ్రామ పంచాయితీ పల్లె పకృతి వనం లో మినీ పార్క్ గా తీర్చి దిద్దుతాము అని పంచాయితీ కార్యదర్శి కందలా రాజు తెలిపారు.



పంచాయితీ కార్యదర్శి కందలా రాజు

# లక్షలాది డప్పులు వేలాది గొంతుల
# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- వర్గీకరణను ఆమోదించి ముఖ్యమంత్రి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ

వర్ధన్నపేట/ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త):

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు మాదిగలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ ఈ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈనెల 7వ, తేదీన హైదరాబాదులో జరగబోయే లక్షలాది డప్పులు వేలాది గొంతుల కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ మాదిగ మాదిగ ఉప కులాలు, ఎస్సీల వర్గీకరణను సమర్ధించే ప్రజాస్వామిక వాదులు, అన్ని వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే దేశంలో మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలోని అమలు చేస్తామని హామీ ఇచ్చి కొంతమంది స్వార్థపరులైన మాల ఎమ్మెల్యేలకు తలొగ్గి వర్గీకరణ అంశాన్ని పక్కకు పెట్టే సాహసానికి ఒడిగట్టారు. వర్గీకరణ జరగకమునుపే ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారు. వర్గీకరణ పూర్తయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు నిలిపి వేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం పట్టింపు చేయకుండా ఉద్యోగ నియామకాలు కొనసాగిస్తేతూనే ఉన్నారు. మాలలు ప్రదర్శిస్తున్న కుట్ర రాజకీయాలకు ప్రభుత్వం వంత పడుతుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వర్గీకరణ సమస్యను ఈనెల 7వ తేదీ లోపే పరిష్కరించి మాదిగల పక్షపాతిగా నిరూపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమాసాని గోపాల్ మాదిగ, ఎంఎస్పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గోలి సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా ధర్మయ్య మాదిగ, ఎమ్మెస్పి జిల్లా ఉపాధ్యక్షులు మరుపట్ల అంజన్న మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులుముత్యాల మల్లేష్ మాదిగ, ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు బిర్రు బిక్షపతి మాదిగ, ఎం.ఎస్.పి వర్ధన్నపేట మండల అధికార ప్రతినిధిజనగామ చంద్రమౌళి మాదిగ, ఎంఎస్పి వర్ధన్నపేట నాయకులు తుమ్మల కుమార్ మాదిగ, చెన్న రాజు మాదిగ జోగుల భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన
# కార్యక్రమంలో ఆడే గజేందర్





బోథ్/ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): బోథ్ మండల కేంద్రం లో గత మూడు రోజులుగా జరుగుతున్న కొట్టాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శనివారం బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరు కావడం జరిగిందన్నారు. పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించరన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశామన్నారు. అమ్మవారి ఆశీర్వాదం వలన నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆయన వెంట బోథ్ ఇచ్చోడ మండలల ఏఎంసి ఛైర్మెన్ లు బొడ్డు గంగారెడ్డి, సత్యవతి కోటేష్ బోథ్ మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్,చాట్ల ఉమేష్ నాయకులు తోడసం శంకర్ నారయణ అబుద్ రహీమ్ అబ్రార్ ఆసీఫ్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మెర్గు భోజన్న గడ్డం సురేందర్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ



కల్లూరు/ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): కల్లూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో శాంతినగర్ కమ్యూనిటీ హాల్ లో ఎస్సీ వర్గీకరణ అమలు కై లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నందు ఎస్సి వర్గీకరణ అమలుకై లక్షల డప్పులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు జరుగుతుందని తెలిపారు .మాదిగ పల్లెలో ఉన్న యావత్ జాతి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు యువత తరితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వాఖ్యలను
# ఖండించిన కాంగ్రెస్ నాయకులు



కల్లూరు/ఫిబ్రవరి1(జర్నలిస్ట్ వార్త): కల్లూరు లో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఉద్యోగులను బెదిరిస్తున్నారని, బదిలీలు చేస్తున్నారని, డీ టాక్స్ అనే పలు ఆరోపణలు చేయడం తగదని వారు హితవు పలికారు. వారు నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తున్నారని ప్రజలకు సేవ చేయటమే వారికి తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, ప్రసాద్ నాయక్, నోటి కృష్ణారెడ్డి, మట్ట రామకృష్ణ, ఆళ్ళకుంట నరసింహారావు, నల్లగట్ల కిషోర్, తోట సుబ్బారావు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు వసంత పంచమి
## అక్షరాభ్యాసాలకు బాసర సిద్ధం

బాసర,ఫిబ్రవరి 1(జర్నలిస్ట్ వార్త):

మాఘమాసం మొదలైంది. ఈ నెలలోనే చదువుల తల్లి సరస్వతి పుట్టిన రోజు వచ్చింది. అయితే వసంతపంచమి కూడా ఏ తేదీ అన్న మీమాంస ఏర్పడింది. ఈ ఏడాది వసంత పంచమి ఫిబ్రవరి2వ తేది వచ్చింది. ఆ రోజును వసంత పంచమి అంటారు. హిందూ మతానికి చెందిన చదువుకునే పిల్లలు వసంతపంచమి రోజు సరస్వతి దేవిని పూజిస్తారు. కొత్తగా చదువులోకి అడుగుపేట్టేవారికి ఆరోజు అక్షరాభ్యాసం చేయిస్తారు. ఇందుకోసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలో భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం 5వ తిధిన వసంత పంచమి జరుపుకుంటాం. క్రోధినామ సంవత్సరంలో వసంత పంచమి ఘనంగా జరుపుకుంటున్నారు. సరస్వతీదేవిని విశేషంగా పూజించి, ప్రత్యేకంగా నైవేద్యాలను సమర్పించి, పిల్లలకు విద్యాబుద్ధులు రావాలని, వారు ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటారు. ధృక్ పంచాంగం ప్రకారం .. ఫిబ్రవరి 2 ఆదివారం మధ్యాహ్నం నుంచి పంచమి తిథి మొదలైంది.. ఫిబ్రవరి 3 సోమవారం ఉదయం 10.15 వరకు మాత్రమే ఉంది. సూర్యోదయానికి తిథి పరిగణలోకి తీసుకుంటాం కాబట్టి..వసంతపంచమి ఫిబ్రవరి 3 సోమవారమే జరుపుకోవాలని కొందరి వాదన. అక్షరాభ్యాసాలు నిర్వహించేవారు, ప్రత్యేక పూజలు చేసేవారు ఫిబ్రవరి 3 వతేదిఉదయం పది గంటల లోపే ముగించుకోవాలని పండితులు సూచిస్తున్నారు. వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే విద్యాంతులు అవుతారని భక్తుల నమ్మకం. అందుకే వసంత పంచమి ఘడియల్లో అక్షరాభ్యాసానికి ముహూర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యాసాలు చేస్తారు

జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక






# తంగలాన్‌కు అరుదైన అవకాశం

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.



# మనం చేసే ర్యాగింగ్ ఇతరుల ప్రాణాలు హరిస్తుంది : సమంత

సమంత ఏమన్నారంటే "రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు సైలెంట్‌గా ఉంటున్నారు. ఇబ్బందుల్ని బయటకు చెప్పడం లేదు. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల ను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.

# రష్మిక డెడీకేషన్‌కుహాట్సాప్ : విక్కీకౌశల్




మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్దతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.

# సాయిపల్లవికి విశ్రాంతి అవసరం

సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబు తో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ లి అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు" అని అన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వం వహించిన చిత్రం 'తండేల్'. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జిగా సాయిపల్లవి కనిపించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.





# ఎల్లే కవర్‌పై మిల్క్ బ్యూటీ దుమారం

తమన్నా భాటియా వృత్తిగత జీవితం కంటే ఎక్కువగా లవ్ లైఫ్ గురించే అభిమానులు ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. నటుడు విజయ్ వర్మతో తమన్నా ప్రేమాయణం ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. ఇటీవలే అతడికి మిల్క్ వైట్ బ్యూటీ బ్రేకప్ చెప్పేసిందన్న ముచ్చటా సాగుతుండగా, తమన్నా క్రిప్టిక్ పోస్ట్ వైరల్ అయింది. ఇదిలా ఉంటే తమన్నా ఇటీవల రవీనా టాండన్ కుమార్తె రాషా టాండన్ మొదటి మూవీ అజాద్ ప్రీమియర్ లో సందడి చేసింది. రాషా తనను 'ఆంటీ' అని పిలిచేసినా ఎక్కడా నొచ్చుకోకుండా నువ్వు అలా పిలవొచ్చు అని మద్దతు గా నిలిచింది. మరోవైపు తమన్నా ఫ్యాషన్ గేమ్ విషయంలో ఎక్కడా తగ్గడం లేదు. సోషల్ మీడియాల్లో వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తూ హీటెక్కిస్తోంది. తాజాగా తమన్నా షేర్ చేసిన బాస్ లేడీ లుక్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. తమన్నా టాప్ టు ఆటమ్ బ్లాక్ లుక్ లో అదిరిపోయిందన్న ప్రశంసలు కురుస్తున్నాయి. అల్ట్రా మోడ్రన్ డిజైనర్ డ్రెస్ లో తమన్నా ఎంతో అందంగా కనిపిస్తోంది. ఇన్నర్ సొగసును ఎలివేట్ చేసే యూనిక్ ఫ్రాక్.. ఇండోర్ షూట్ లో తమన్నా ఎక్స్ క్లూజివ్ గా కనిపిస్తోందో. ప్రఖ్యాత ఎల్లే ఇండియా ఫోటోషూట్ ఇది. ఎల్లే టీమ్ కి తమన్నా ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపింది. సాంప్రదాయేతర ఎక్స్ ప్రెషన్, క్రియేటివిటీని స్వీకరిస్తానని, జీవితాన్ని అలాగే చూడటానికి ఇష్టపడతానని తమన్నా అన్నారు. నన్ను పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్‌గా గుర్తించినందుకు.. నా అభిరుచులను - సినిమాల నుండి ఫ్యాషన్ వరకు ..నా మొట్టమొదటి ఆభరణాలను డిజైన్ చేయడం వంటి కొత్త సృజనాత్మక ప్రక్రియలను సెలబ్రేట్ చేసినందుకు ఏ%వశ్రీశ్రీవఱఅఎఱు% కి ధన్యవాదాలు.. అని రాసింది. ఇయర్ ఆఫ్ ది స్నేక్ స్ఫూర్తితో %-%డోల్స్ %డ% గబ్బానా దుస్తులను తమన్నా ఎంపిక చేసుకుంది. ఈ సంవత్సరం ప్రారంభమైన విధానాన్ని ప్రేమిస్తున్నాను. 2025లో ఎలాంటి విషయాలు ఉన్నాయో చూడాలి. అన్నిటినీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను.. తమన్నా ఈ ఫోటోషూట్ తో పాటు సుదీర్ఘ నోట్ ని షేర్ చేసింది.

# అభిమానాన్ని తెలియజేయడానికే

**మహిళా అభిమానులకు ముద్దులు... వివాదంపై స్పందించిన ప్రముఖ గాయకుడు!**

**లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ లో మహిళా అభిమానులకు సింగర్ ముద్దులు**

**నెట్టింట వీడియో వైరల్.. గాయకుడి తీరుపై నెటిజన్ల ఆగ్రహం**



ప్రముఖ గాయకుడు ఉదిత్ నారాయణ్ మహిళా అభిమానులతో అనుచితంగా ప్రవర్తించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ముంబయిలో జరిగిన ఓ కన్సర్ట్‌లో ఈ సీనియర్ సింగర్ తనతో సెల్ఫీలు దిగిన మహిళా అభిమానులకు ముద్దులు పెట్టారు. సెల్ఫీలు ఇస్తూ మహిళా ఫ్యాన్స్‌ను కిస్ చేయడం వీడియోలో ఉంది. ఈ కన్సర్ట్ తాలూకు వీడియో బయటకు రావడం, అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన ఇబ్బందుల్లో పడ్డారు. మహిళా అభిమానులతో ఉదిత్ నారాయణ్ ప్రవర్తించిన తీరుపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఈ వివాదంపై ఆయన ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఫ్యాన్స్‌పై తనకున్న అభిమానాన్ని తెలియజేయడానికే తాను అలా చేశానన్నారు. తనకు వేరే ఉద్దేశం లేదని తెలిపారు. కొందరు కావాలనే దీనిని వివాదంగా చూస్తున్నారని ఉదిత్ నారాయణ్ చెప్పుకొచ్చారు. "అభిమానులకు నేనంటే చాలా ఇష్టం. కొంతమంది కరచాలనం చేయడానికి ప్రయత్నిస్తే, మరికొంత మంది కిస్ చేయడానికి ప్రయత్నిస్తుంటారు. అదంతా కేవలం ఆత్మీయతతో కూడుకున్న విషయం. సమాజంలో ఎంతో పేరు, మర్యాద కలిగిన వ్యక్తిని నేను. అభిమానులతో తప్పుగా ప్రవర్తించే ఉద్దేశం నాకు లేదు. వివాదాలకు దూరంగా ఉంటాను. కొంతమంది కావాలనే దీన్ని వివాదంగా చూస్తున్నారు" అని ఉదిత్ నారాయణ్ అన్నారు. కాగా, తెలుగులో కూడా పలు సూపర్ హిట్ సాంగ్స్ పాడారాయన. అయితే, కొన్నిరోజుల క్రితం ముంబయిలో ఉదిత్ లైవ్ కన్సర్ట్ నిర్వహించారు. ఇందులో తన ఒకప్పటి చాట్ బస్టర్స్ పాటలను ఆలపించారు. ఈ క్రమంలో 'మొహ్రా' మూవీలోని 'టిప్ టిప్ బర్సా పానీ' అనే పాటను పాడారు. ఆ సమయంలో ఆయనతో సెల్ఫీలు తీసుకోవడానికి మహిళా అభిమానులు వేదికకు దగ్గరకు వెళ్లారు. ఆయన వేదికపై పాట పాడుతూనే వారి దగ్గరికి వెళ్లి సెల్ఫీలు దిగారు. ఈ క్రమంలోనే ఉదిత్ నారాయణ్ ముగ్గురు మహిళా అభిమానుల బుగ్గలపై ముద్దు పెట్టారు. ఆయన అలా ఒక్కసారిగా ముద్దులు పెట్టడంతో ఫ్యాన్స్ కూడా షాక్ అయ్యారు. అంతటితో ఆగకుండా ఓ అభిమాని పెదవులపై కూడా ఆయన ముద్దు పెట్టారు. ఈ కన్సర్ట్ తాలూకు వీడియో బయటకు రావడంతో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దాంతో ఆయన ఇబ్బందుల్లో పడ్డారు.